





గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు : 10

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, సమ సమాజ స్థాపనకై ప్రాణం పోయే వరకు పోరాడిన ప్రజాయుద్ధనౌక గద్దర్ త్యాగాలు అజరామరమని జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి కొనియాడారు. మంగళవారం ఆచార్య జయశంకర్ 92వ జయంతి, ప్రసిద్ధ గాయకుడు గద్దర్ 2వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జన జాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

# అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలి



- పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- యూరియాను మోతాదులో వాడుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి

## ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చలాంచడానికే అమెరికా సామ్రాజ్యవాదం కుట్రలు





# భూమికాస్తులో ఉన్నాం సర్వే చేసి హద్దులు చూపండి

1981నుంచి సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి భూమిని సాగు చేస్తున్నామని అట్టి భూమిని సర్వే చేసి తమ పొజిషన్ చూపాలని కోరుతూ మంగళవారం కౌడిపల్లి గ్రామానికి చెందిన రైతు మోతా గౌడ్ మండల కేంద్రమైన కౌడిపల్లి లోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ప్ కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మోత గౌడ్ మాట్లాడుతూ వెల్మకన్న గ్రామ శివారులో 447 సర్వేలోని అసైన్మెంట్ భూమి 1981 సంవత్సరం నుండి కాస్తులో ఉన్నామని కాస్తూలో ఉన్న మాకు 1986 సంవత్సరంలో ఒక్కఎకరా 20 గుంటలు మా నాన్న దుర్గా గౌడ్ పేరు మీద ప్రభుత్వం పట్టా అందించిందని, అలాకాస్తూలోనే ఉండి 1991లో ఒక ఎకరా, 2009లో ఒక ఎకరా భూమి,మొత్తం 3 ఎకరాల ఇరవై గుంటల భూమి మోతా గౌడ్ పేరున పట్టాను పొంది భూమి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నా..

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

**జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి**



**హుస్నాబాద్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, సమ సమాజ స్థాపనకై ప్రాణం పోయే వరకు పోరాడిన ప్రజాయుద్ధనౌక గద్దర్ త్యాగాలు అజరామరమని జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి కొనియాడారు. మంగళవారం ఆచార్య జయశంకర్ 92వ జయంతి, ప్రసిద్ధ గాయకుడు గద్దర్ 2వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జన జాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెనుకబాటుతనానికి, నిర్లక్ష్యానికి గురి అవుతున్న తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో ప్రగతిని సాధించి అభివృద్ధి చెందాలని ఆశించిన వారు జయశంకర్, గద్దర్ అని తెలిపారు. తెలంగాణ సర్వతోముఖ అభివృద్ధి కోసం వాళ్ళ నిరంతరం ఆకాంక్షించారని అన్నారు. వారి ఆశయాలను మనందరం కొనసాగించాలని, సమసమాజ నిర్మాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు అందరం భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, కవి నాదమునుల రామారావు, సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు, బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు మార్క అనిల్ గౌడ్, కొత్తపల్లి సత్యనారాయణ, జేపీసీ నాయకురాలు కోదూరి శ్రీదేవి, బోయిని రాజమల్లయ్య, బూరుగు కిష్టస్వామి, గట్టు రాములు, సతీష్, బైరి శ్రీను, ఇజ్జగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**డిపిఓ దేవకీదేవి**



**నంగునూరు (ప్రజా జ్యోతి )** నంగునూరు మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని, క్షణికావేశంలో ఎవరూ తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని మండల ప్రత్యేక అధికారి డిపిఓ దేవకీదేవి సూచించారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మప్ప, తాసిల్దార్ సరిత,మీడియా సమావేశంలో మాట్లాడారు. మండలానికి ఇప్పటివరకు 694 లాగిన్ లలో 512 మందికి ఇళ్లు మంజూరు కాగా, 182 వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు అవుతున్నాయని, లబ్ధిదారులు తొందరపడకుండా వేచి ఉండాలని కోరారు.ప్రస్తుతానికి 292 మందికి ముగ్గు పోయాగా, 19 మంది బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశారని తెలిపారు. తొలి విడతగా రూ. 1,00,000 మంజూరు కాగా, ఇళ్ల నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఉచిత ఇసుక తహసీల్దార్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ ఏ ఈ వివేక్ పాల్గొన్నారు

## అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్:** కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు. సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**


**కరీంనగర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవిన్యూ, అశ్విని తానాజీ వాకాడే స్థానిక సంస్థలు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది

**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరానికి పసుపు నీలిరంగు బట్టలను అజయ్ 20 నుంచి 30 అమర్చుకోవాలి దీనివలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



**మర్కూక్ ఆగస్టు 06(ప్రజాజ్యోతి )**సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన కర్రోల్ల రాజ్ కుమార్ కు 51వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



**తొగుట ఆగస్టు06 (ప్రజా జ్యోతి):** మండలంలోని వెంకట్రావు పేట లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వయించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ అమ్మల్ మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతాలు బాలింతలకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేశారు. తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే అపోవాలను వీడి తల్లి పాలు తాగించాలని కోరారు. తల్లి పాలు తాగడం వల్ల బిడ్డ ఆయుష్షును పెంచిన వారు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వప్న వీణ జ్యోతి ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి అంగన్వాడీ ఆయాలు గర్భిణీలు పిల్లల తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ధర్నాలో తాజా మాజీ సర్పంచ్



**జగదేవపూర్: ఆగస్టు 06(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ తాజా మాజీ , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు కప్పర భానుప్రకాష్ రావు, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుతో కలిసి బుధవారం ఢిల్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కు మద్దతుగా జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ భవనంలో కాంగ్రెస్ ముఖ్యనేతలకు కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## అజంతా సిల్క్స్ సారీ సెంటర్ ను ప్రారంభించిన గవ్వ వంశీధర్ రెడ్డి



**హుస్నాబాద్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని మల్లె చెట్టు చౌరస్తా వద్ద మున్సిపల్ కాంప్లెక్స్ లో నవాబుపేట గ్రామానికి చెందిన తాడిచర్ల నాగరాజు ఆహ్వానం మేరకు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి అజంతా సిల్క్స్ సారీ సెంటర్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రోపరేటర్ ముందు ముందు షాపు లాభాల బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ కార్తీక్, గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన నియోజకవర్గం అధ్యక్షులు గడిపె సుజిత్, మునిగంటి శ్రీనివాస్, గుళ్ళ సృజన్, మరుపాక ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 15 న** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి సమావేశ మందిరం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారుల తో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా జెండా వందనం ఉంటుందని, ముఖ్యమైన కార్యక్రమం మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేదిక, చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు.పట్టణం లోని ముఖ్య కూడళ్లు,ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణ తో అలరించాలని అన్నారు. వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్యాశాఖ స్టాల్స్ ఆయా శాఖలు సాధించిన ప్రగతి ని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎస్.పి.పోలీస్ బందోబస్తు, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య, ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయంకు పంపించాలని అన్నారు. మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృదం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్.అధికారిని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చలాంచడానికే అమెరికా సామ్రాజ్యవాదం కుట్రలు

**క్యూబాకు సంఘీభావంగా సిపిఎం విరాళాల సేకరణ**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చలాంచటానికి అమెరికా సామ్రాజ్యవాదం కుట్రలు చేస్తుందని, ఎన్ని ఆంక్షలు నిర్భంధాలు పెట్టిన అమెరికాకు ఎదురోడ్డి నిలిచిన క్యూబాకు సంఘీభావం మద్దతు ఇద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు.. ఈరోజు కొండాపూర్ లో సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు క్యూబా కు సంఘీభావంగా సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించిండం జరిగింది.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ అమెరికా తన ఆధిపత్యం కోసం ప్రపంచ దేశాల మధ్యన చిచ్చుపెట్టి యుద్ధ వాతావరణం సృష్టిస్తుందని అన్నారు. అమెరికా ప్రయోజనాల కోసం ప్రపంచ దేశాల మీద సుంకలాల పేరుతో భారాలు వేస్తుందని అన్నారు.. అమెరికాను తన స్వాభిమానం కోసం క్యూబా దేశం ఎదురోడ్డి నిలవడంతో ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేయడానికి అష్టదిగ్బంధనం చేసిందని అన్నారు ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకోకుండా ఆంక్షలు నిర్భంధాలు పెట్టిందని అన్నారు.. భారతదేశ పై కూడా అమెరికా పెత్తనం చేసేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు అమెరికా వేసే పనులతో భారతదేశంలో ప్రజల మీద తీవ్రమైన వారం పడుతుందని అన్నారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను ప్రధానమంత్రి మోడీ ఏమి అనలేకపోతున్నారని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం ఎదురొడ్డి నిలుస్తున్న క్యూబాకు సంఘీభంగా మద్దతు ఇవ్వాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె రాజయ్య మండల కమిటీ సభ్యులు నాయకులు సలోమన్ అనిల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూమికాస్తులో ఉన్నాం సర్వే చేసి హద్దులు చూపండి

?కావాలని కొందరు సాగును అడ్డుకుంటున్నారు.

?తాసిల్దార్, నర్సాపూర్ ఆర్డీవో కు వినతి పత్రం అందజేత



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 6** 1981నుంచి సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి భూమిని సాగు చేస్తున్నామని అట్టి భూమిని సర్వే చేసి తమ పొజిషన్ చూపాలని కోరుతూ మంగళవారం కౌడిపల్లి గ్రామానికి చెందిన రైతు మోతా గౌడ్ మండల కేంద్రమైన కౌడిపల్లి లోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ప్ కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మోత గౌడ్ మాట్లాడుతూ వెల్మకన్న గ్రామ శివారులో 447 సర్వేలోని అసైన్మెంట్ భూమి 1981 సంవత్సరం నుండి కాస్తులో ఉన్నామని కాస్తూలో ఉన్న మాకు 1986 సంవత్సరంలో ఒక్క ఎకరా 20 గుంటలు మా నాన్న దుర్గా గౌడ్ పేరు మీద ప్రభుత్వం పట్టా అందించిందని, అలాకాస్తూలోనే ఉండి 1991లో ఒక ఎకరా, 2009లో ఒక ఎకరా భూమి,మొత్తం 3 ఎకరాల ఇరవై గుంటల భూమి మోతా గౌడ్ పేరున పట్టాను పొంది భూమి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నానని ఈమధ్య వెల్మకన్న గ్రామానికి చెందిన కొందరు కొన్నేళ్లుగా సాగు చేస్తున్న భూమిలో సేద్యం చేయకుండా అడ్డుకుంటున్నారని వెంటనే సాగులో ఉన్న తన భూమిని ప్రభుత్వం సర్వే చేయించి తన భూమి హద్దులను చూపాలని తాసిల్దార్ కోరినట్లు తెలిపారు.దఅలాగే నర్సాపూర్ ఆర్డీవోకు సైతం వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## జయశంకర్ సార్ కు ఘన నివాళి



మెదక్ (ప్రజాజ్యోతి) కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక టీఎన్జీవో భవన్లో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జయంతి సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వారి ఉద్యమ పోరాట పటిమను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినీకే రాజ్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, సంయుక్త కార్యదర్శి రాధా, కార్యనిర్వాహక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, బాధ్యులు సంతోష్, శ్రీకాంత్, నవీన్, మెదక్ యూనిట్ బాధ్యులు సలీంలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి.....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** పెద్ద శంకరంపేట మండలంలోని పాత గ్రామపంచాయతీ వద్ద విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు నరసింహ చారి ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి పూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని అన్నారు. ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట లక్ష్మీకాంతం చారి. కొడుపాక గిరిబాబు. చీకోడ్ బ్రహ్మం. సత్యం నరసింహులు. అన్నారం చారి స్వర్ణకార సభ్యులు పాల్గొన్నారు....

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**అల్లాదుర్గం ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. సైబర్ నేరాలపై విద్యార్థి దశ నుండి అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శంకర్ సూచించారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఫోన్ కు వచ్చే ఓటిపిలపై అవగాహన కలిగి ఉండాలని, ఫ్రాడ్ లోన్, అనవసర యాప్ లను డౌన్లోడ్ చేయరాదని, ఫోన్ మంచి అవసరాలకు వినియోగించాలని పేర్కొన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని పంచాయతీ ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా

ఆందోళన చేయడంతో ఇండ్ల నిర్మాణ అనుమతులు ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శి హామీ.

ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన వారందరికీ ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చేవరకు పేద ప్రజలకు అండగా సిపిఎం పోరాటం

సిపిఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఇండ్ల స్థలాల పొజిషన్ కలిగి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని గంగారం పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. పంచాయతీ ఆఫీస్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది.. పంచాయతీ కార్యదర్శిని ఇళ్ల స్థలాల పట్టాలి ఇచ్చి పొజిషన్ చూపెట్టి రెండు సంవత్సరాలైనా ఎందుకు ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడం లేదని నిలదీశారు.. పర్మిషన్లు ఇచ్చేంతవరకు ఆందోళన విరమించమని అనడంతో పంచాయతీ కార్యదర్శి తహసిల్దార్ గారితో ఫోన్లో మాట్లాడినారు.. ఇండ్ల స్థలాల పట్టాలు ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుంటే పర్మిషన్ ఇస్తామని, ఆగస్టు 15 తర్వాత తహసీల్దారు వచ్చి పరిశీలిస్తారని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ గంగారం గ్రామంలోని సర్వే నెంబర్ 1,5,243లో గల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు సుమారు 100 మందికి రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వాలని కోరగా నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. ఈ గ్రామంలోని మూడుసార్లు ఇండ్ల స్థలాలు పట్టాలి ఇచ్చి వాటి కాలపరిమితి అయిపోయిందనే సాకుతో పట్టాలని రద్దుచేస్తూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పట్టాలున్న వారందరికీ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఏ విధంగా అయితే సర్టిఫికెట్లు అందజేసిందో అదే విధంగా ఆ స్థలాలలో ఇందిరమ్మఇంటి నిర్మాణం కొరకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోకపోతే పోరాటం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ బాబురావు, ప్రవీణ్, గ్రామస్థాయి నాయకులు సాల్మన్, ప్రశాంత్, గ్రామస్తులు ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ నూతన ఎస్సై-2గా బాధ్యతలు చేపట్టిన నారాయణ



**సిర్గాపూర్ ఆగస్టు 06(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై-2 నారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై-2 నారాయణ మాట్లాడుతూ...మండలంలో శాంతి భద్రతలకు కృషి చేస్తానని నారాయణ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ-2గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొంత కాలం వరకు ఇక్కడ ఏ-ఎస్సైగా పనిచేసిన ఈయన ఎస్సైగా పదోన్నతి పొందారు. ఆయన్ను ఇదే స్టేషన్కు ఎస్సై-2 అటాచ్ చేస్తూ ఎస్పీ పంకజ్ పారితోష్ ఉత్తర్వులు జారీ చేయడంతో విధుల్లో చేరారు.

# టి జి ఐ సి అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.

- కొండాపూర్ పారిశ్రామిక వాడలో ఇష్టారాజ్యంగా బ్లాస్టింగ్ లు ఏర్పాటు
- బ్లాస్టింగ్ల బెడదతో బోరుబావిలు కూలిపోతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు





**మనోహరాబాద్, ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి )** కొండాపూర్ పారిశ్రామిక వాడలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓవర్ బ్లాస్టింగ్ మాత్రం పారిశ్రామికవాడల చుట్టుపక్కల ఉన్న వారి రైతుల బోరుబావులు అక్రమ బ్లాస్టింగ్ చేయడంతో బోర్ బావులు కూలిపోవడంతో పాటు బావి మోటర్లు ఇరుక్కుని రైతుల సతమతమవుతూ మోటర్ బోరుబావి నుంచి బయటకు తీయాలంటే అప్పుల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే టి జి ఐ ఐ సి ప్రభుత్వం వారు. పారిశ్రామికవేత్తలకు ప్లాట్ల రూపంలో భూమి కేటాయించి రోడ్లు విద్యుత్ మాత్రమే మా బాధ్యత అని. టి జి ఐ ఐ సి వారు తెలిపారు. మిగతా ఏవి ఉన్నా ప్రభుత్వ అనుమతులు తీసుకొని పనులు నిర్వహించుకోవాలని టి.జి.ఐ.ఐ.సి అధికారులు భూములు కేటాయించినప్పుడే సంబంధిత డాక్యుమెంట్లో పొందుపరిచినట్లు టి జి ఐ ఐ సి వారు తెలిపారు. వీరికి విరుద్ధంగా ప్రభుత్వం పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడుతున్న పారిశ్రామికవేతలపై ఇతర కాంట్రాక్టర్లపై చర్యలు ఉండవా అని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా టి జి ఐ ఐ సి అధికారులు చీము నెత్తురు సిగ్గు ఉంటే వీరిచ్చిన అనుమతల మించి ఎవరైనా ఇల్లీగల్ దందాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ సిద్ధాంతకర్త “ఆచార్య జయశంకర్”

తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

తహసిల్దార్ బాల లక్ష్మి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్ట్ 06** తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి తహసిల్దార్ బాలలక్ష్మి, పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజల్ని చైతన్య పరుస్తూ ఉద్యమాలు నడిపిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయశంకర్ ఆశయాలను కొనసాగించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవి



**అల్లాదుర్గం ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. బిడ్డ పుట్టిన గంటలోపే పాలు బిడ్డకు పట్టాలని, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువులకు , ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, అవి సహజ మైన పోషకహారమని పేర్కొన్నారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు తల్లిపాల యొక్క ఆరోగ్య ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత....

మండల స్పెషల్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్,



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 06** శివ్వంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ పర్యటించారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు వన మహోత్సవ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు,అంగన్వాడి కేంద్రాలు విసిట్ చేసి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు,ఈ సందర్భంగా ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలుష్య సమాజంలో నివసిస్తున్నామని,దీనిని నిర్మూలించాలంటే చెట్లను నాటి హరిత సమాజాన్ని నెలకొల్పడమే ప్రస్తుత కర్తవ్యం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు...

# పెంచిన పింఛన్ వెంటనే విడుదల చేయాలి

?ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 6** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు బీడీ చేనేత కార్మికులకు 2000 నుంచి 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు బుధవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ కంచనపల్లి బురుగడ్డ గ్రామాలలో ఆయా గ్రామాల పింఛన్దారులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పెంచిన పింఛన్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు 6 వేలువరకు పెంచాలని లేవలేని స్థితిలో ఉన్నవారికి 16,వెలు పింఛన్ ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచిన పింఛన్ ఇవ్వాలని అన్నారు అలాగే ఈ నెల 13వ తేదీన పింఛన్దారులతో



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు గ్రామాల వారిగా కమిటీలు వేయడం జరిగిందన్నారు తక్షణమే పెన్షన్ పెంపుదల ప్రక్రియను ప్రభుత్వం మొదలుపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ బిక్ష నాయక్, సభ్యులు మల్లేష్ యాదవ్ ,నవనీత స్వరూప ,కంచనపల్లి మల్లేష్ బూరుగడ్డ మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో కొండారెడ్డిపల్లి

-వీధిలైట్లు లేక మూడు నెలలుగా చీకట్లోనే గ్రామం

-తక్షణమే కొండారెడ్డిపల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శులకు సభ్యులు జి సాయిలు

**ఆందోలు, ఆగస్టు 6, (ప్రజా జ్యోతి):** సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న కొండారెడ్డిపల్లి గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి సాయిలు బృందం కొండ రెడ్డి పల్లి గ్రామ పర్యటించారు. పర్యటనలో భాగంగా అనేక సమస్యలు వెలుగు చూశాయి. గ్రామాల్లో మురికి కాలువలు సక్రమంగా లేక ఉన్న కాలువలలో మురికి తీయక గడ్డితో కూడిన దుర్భర వ్యవస్థలో ఉన్నాయి. గ్రామంలో వ్యర్థమైన గడ్డి పొదలు దోమలకు నిలయంగా మారాయి. గ్రామ కార్యదర్శి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ లు దోమల మందు పిచికారి చేయించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, వీధిలైట్లు వెలగక మూడు నెలలు అవుతుందని, మూడు నెలలుగా చీకట్లోనే గడుపుతున్నామని గ్రామ ప్రజలు



ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. స్పందించిన గ్రామ కార్యదర్శి వారం రోజులగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆందోల్ డివిజన్ నాయకులు డివిద్యసాగర్, చౌటకూరు మండల నాయకులు నాగభూషణం, పార్టీ సభ్యులు వెంకటేశం, నరేందర్ రెడ్డి, పెంటయ్య, శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త జయశంకర్ కు జోగిపేట బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

**అందోలు, ఆగస్టు 6, (ప్రజా జ్యోతి):**ఆతెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం జోగిపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ డి బి నాగభూషణం మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చాపల వెంకటేశం లు



మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితం త్యాగం చేసిన మహనీయుడు, తెలంగాణ కోసం అలుపు ఎరుగని పోరాటం చేసిన యోధుడు జయశంకర్ సార్ అని, ప్రత్యేక తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడిన జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూసే అవకాశం లేకుండా మరణించారని, వారి ఆశయ సాధనలో కెసిఆర్ గారు కీలక భూమిక పోషించి జయశంకర్ సార్ కల సాకారం చేశారని అన్నారు. జయశంకర్ సార్ పోరాట పటిమను మరోసారి పనికి పుచ్చుకొని కాంగ్రెస్ పాలనను అంతమొందించడానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా పాషా, పి.సంతోష్, బీర్ల శంకర్, దాసరి దుర్గేష్, ఖలీల్, షకీల్, కుమ్మరి క్రిష్ణ రఫిక్, ఇమ్రాన్, పరిపూర్ణం, సింగూర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకుంటేనే మనిషి మనుగడ కొనసాగుతుంది....

గ్లాండ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం....




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 06:** శివ్వంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు వన మహోత్సవ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు... ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,, ప్రకృతిని కాపాడుకుంటేనే మనిషి మనుగడ కొనసాగుతుందని అన్నారు, ప్రస్తుత కాలుష్య సమాజంలో నివసిస్తున్నామని,దీనిని నిర్మూలించాలంటే చెట్లను నాటి హరిత సమాజాన్ని నెలకొల్పడమే ప్రస్తుత కర్తవ్యం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు..కార్యక్రమంలో అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

## కూచారం లో శ్రీ యన్స్ ల్యాబ్ పరిశ్రమ సీజ్...

- పరిశ్రమలో 8 మంది కార్మికులకు తప్పిన పెను ప్రమాదం
- గ్యాస్ లీకేజ్ తో ఉక్కిరిబిక్కిరైనా పరిశ్రమలోని కార్మికులు

మనోహరాబాద్, ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా ఆహారాబాద్ మండలంలోని కూచారం, టి జి ఐ ఐ సి పారిశ్రామికవాదలో శ్రీ యన్స్ ల్యాబ్ లో మంగళవారం, గ్యాస్ లీకేజ్ కావడంతో పరిశ్రమల పని చేసే 8 మంది కార్మికులకు అశ్వత్ గురయ్యారు. దీంతో స్పందించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు విచారణ చేపట్టి, శ్రీయన్స్ ల్యాబ్ పరిశ్రమను సిజ్ చేయాలని పై అధికారుల మేరకు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం, టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో శ్రీయాన్స్ ల్యాబ్ పరిశ్రమను మూసివేశారు. నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ యజమాన్యాలు ఇష్టారాజ్యంగా పనిచేయడంతోనే సరైన సేఫ్టీగా పరికరాలు ఉపయోగించకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరిగాయని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఉత్తర్వుల మేరకే శ్రీ యాన్స్ ల్యాబ్ పరిశ్రమను మూసి వేస్తున్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలిపారు.




## సిర్గాపూర్ నూతన ఎంపీడీవోగా శారదా దేవి నియమకం

**సిర్గాపూర్ ఆగస్టు 06(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల ఎంపీడీవోగా శారదా దేవి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. నాగలిగిద్ద ఎంపీడీవో మహేశ్ గత కొద్దిరోజుల నుంచి ఇంచార్జ్ ఎంపీడీవోగా వ్యవహరిస్తున్నారు. అయితే నల్గొండ జిల్లా నుంచి బదిలీపై సిర్గాపూర్ ఎంపీడీవోగా శారదా దేవి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.



# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్యాయత్నం





**నంగునూరు ( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోఇందిరమ్మ ఇల్లు రాలేదని మన స్థాపనికి ,గుర్రై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది .సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో వర్దోలు శ్రీకాంత్ అనే యువకుడు తనకు ఇందిరమ్మ ఇల్లు పేరు మొదటి దృష్టిలో వచ్చింది కానీ మళ్ళీ తన పేరు లిస్టులో లేకుండా చేశారన్నారు. ఇద్దరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపానికి గుర్రై ఒంటిపై పెట్రోల్ పోసుకొని తాగడం జరిగింది. అసలైన లబ్ధిదారులకు కాకుండా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో సరిత వచ్చి వారికి నచ్చచెప్పి 108 ద్వారా సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఎల్ల సోమిరెడ్డి

**నంగునూరు ( ప్రజా జ్యోతి )** రైతులను హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,రుణమాఫీ హామీని నెరవేర్చలేదని,రైతులను రహకొమరవెల్లి మల్లన్నపై ఒట్టు వేసి రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్ల సోమిరెడ్డి, పిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూనంగునూరు మండలంలో మొత్తం 12,230 మంది రైతులు రుణాలు తీసుకోగా, కేవలం 5,663 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని,రూ 2లక్షల లోపు తీసుకున్న మిగిలిన 2,946 రైతులకు రుణమాఫీ కాలేదని, రూ.2లక్షల పై పేర్కొన్నారు. మండలంలో 46 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ పూర్తి చేసి, మిగతా 54 శాతం మందిని ప్రభుత్వంపట్టించుకోలేదని ఆయన విమర్శించారు.రుణమాఫీ జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం అబద్ధమని, రైతులను మోసం చేశారని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24



గంటల కరెంట్ ఇచ్చిందని, రైతులకు నేరుగా సంక్షేమ పథకాలు అందేవని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉల్లి చిన్న మల్లయ్య,నాయకులు కర్ణకంటి వేణు, కనకయ్య, శ్రీకాంత్, రచ్చ సిద్దు, సిద్దేశ్వర్ గౌడ్, అనిల్, చింటూ గౌడ్ ,బన్నీ,అరవింద్ పాల్గొన్నారు

# కార్యకర్తలకు అండగా ఉంటాం

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ ఆగస్టు 06 ప్రజా జ్యోతి.** దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి ఓదార్చారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని బేగంపేట తాజా మాజీ సర్పంచ్ మాదా ప్రవీణ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం సాయంత్రం బేగంపేట గ్రామాన్ని సందర్శించి ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ కార్యకర్త మాజీ సర్పంచ్ ప్రవీణ్ తల్లి మృతి చెందిన పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కు ధైర్యం చెప్పారు. అలాగే మండలంలోని వీర నగర్ గ్రామానికి చెందిన బొమ్మ కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరు అధైరా పడవద్దని భరోసా కల్పించారు. ఆయన వెంట తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. రాష్ట్ర యువజన నాయకులు హనుమాన్ల రాజిరెడ్డి ఇప్ప దయాకర్. మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్. ఉప్పరి స్వామి. వడ్డేపల్లి మాజీ సర్పంచ్ చిరంజీవి అక్బర్ ఖాన్. రామచంద్రన్ గౌడ్. గురు ప్రసాద్. వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సిర్గాపూర్ లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ




**సిర్గాపూర్ ఆగస్టు 06(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక నాలుగు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు కలిసి ఒకే చోట సమావేశాన్ని నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ అమ్మ పాలు అమృతం లాంటిది అంటూ అవగాహన నినాదాలు చేశారు. ఇందులో టీచర్లు పార్వతీ, సావిత్రి, పుష్పలత, మస్రత్ బీ, ఏఎన్ఎం కవిత, ఆశాలు భారతి, లక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు అందజేత

మేకల కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ ఆగస్టు 06(ప్రజాజ్యోతి )** మర్కూక్ మండల కేంద్రానికి చెందిన పెంబర్తి లక్ష్మీ బాష దంపతుల కుమార్తె సుష్మ వివాహానికి బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు మేకల కనకయ్య ముదిరాజ్ బుధవారం పుస్తె మట్టెలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు సేవల చేయాలన్న సంకల్పంతో ఇలాంటి సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటానని, అలాగే పేద విద్యార్థులకు చదువు కోసం సేవ చేస్తామని వివరించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ వెంకటేశం ర్యాకం బాబు కృష్ణ రాజు రాములు నాయకులు పాల్గొన్నారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది

**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం

# జయశంకర్ సార్ సేవలు మరువలేం, గద్దర్ సేవలు చిరస్మరణీయం

**చిన్నకోదూరు ప్రజాజ్యోతి ఆగస్టు 6** మండల కేంద్రంలోవర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అంకర్ మధు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్.. తన జీవితాన్ని అంకితం చేశారు తెలంగాణే శ్వాసగా.. ధ్యాసగా.. లక్ష్యంగా బతికి, కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు గద్దర్ సేవలను స్మరించుకున్నారు బడుగు బలహీన వర్గాల ప్రజల విముక్తి కోసం గద్దర్ జీవితాంతం పోరాడన్నారు. గద్దర్ పాటలతో తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చేదాంట్లో గద్దర్ పాత్ర వెలకట్టలేనిది ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పల్లె రాజు, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ చిన్నకోదూరు మండల అధ్యక్షుడు మిట్టపల్లి మహేష్, దంతరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగాఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**నంగునూరు( ప్రజా జ్యోతి )** నంగునూరు మండలంలో ఆచార్య జయశంకర్ జీవితం ఆదర్శప్రాయమని నంగునూరు ఎమ్మార్వో సరిత అన్నారు.సహ నంగునూరు తహశీల్దారు కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తహశీల్దార్ జి సరిత పూలమాలలు వేసి నివాళు లర్పించారు .తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు జయశంకర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమం లో జయశంకర్ జీవితం మొత్తం పోరాటమే అన్నారు. ఆయన పోరాటం తో వచ్చిన తెలంగాణ ఫలితాలు చూడకుండనే కన్నుమూశారు అని గుర్తు చేసుకున్నారు. జయశంకర్ ను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్, గిర్ధావర్ లింగం, సిబ్బంది పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్ కోసం యువజన నాయకులు ధర్నా



**నంగునూరు (ప్రజా జ్యోతి )** బీసీ వర్గాల సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తున్నదని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న "చలో ఢిల్లీ బీసీ హక్కుల పోరాటం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పవన్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ గణన చేపట్టిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ప్రాముఖ్యత, గుర్తింపు, సాధికారత కల్పించాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తోందని పేర్కొన్నారు. అయితే ఇది కేవలం తెలంగాణ స్థాయిలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా చర్చకు తీసుకురావాల్సిన అంశమని చెప్పారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులు, బడుగు వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వివరించారు. బీసీలకు 42 రిజర్వేషన్లు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇప్పటికీ బీసీ వర్గాలు అన్ని రంగాలలో అనేక అన్యాయాలు ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ మార్పుగల పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పవన్ కుమార్ అన్నారు. ఇతర పార్టీలన్నీ బీసీలపై కేవలం హామీలతో పరిమితమవుతున్నాయని, వాస్తవిక చర్యలు చేపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారని తెలిపారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాదుల సాయి ప్రతాప్, అసెంబ్లీ ఇంచార్జ్ రాకేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ, కర్రె మధు, నాయకం.సాయి కుమార్ పాల్గొన్నారు

## అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలి

**పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి**
**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**
**యూరియాను మోతాదులో వాడుకోవాలి**
**ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ హైమావతి**



**రాయపోల్, ఆగస్టు 06 ప్రజా జ్యోతి:** అధికారులు సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, విసిట్ రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ దుబ్బాక లో మీటింగ్ వెళ్లారని సిబ్బంది తెలపగా స్థానిక అధికారులతో మాట్లాడి నిజనిర్ధారణ చేశారు. ల్యాబ్ సిబ్బందితో శాంపిల్స్ టి-హబ్ కి పంపిస్తున్నారా అని అడిగి రాండమ్ టెస్ట్ లు చేస్తున్నారని ఆరా తీశారు. ర్యాపిడ్ టెస్టులు తప్పనిసరిగా పిఎచ్ సి లో చెయ్యాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. రిజిస్టర్ మెయింటెన్ లో పలు సూచనలు చేశారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని రోగులకు వైద్య సేవల విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ సదస్సుల డిస్పోసల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెండింగ్ అప్లికేషన్లు త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్ నీ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలం లో 393 ఇండ్లు మంజూరు కాగా 225 గ్రౌండింగ్ అయ్యాయని ఏంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నాట్ స్టార్టెడ్ వారికి స్టార్ట్ చేసే విదంగా చర్యలు తీసుకోవాలి. పి ఎం ఏ వై యాప్ లో రోజు వారిగా టార్గెట్ పెట్టుకుని అప్లోడ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ డి ఈ పర్యవేక్షణ పెండింగ్ ఉందా, పేమెంట్ లు వస్తున్నాయని ఆరా తియ్యగా బ్యాంక్ అకౌంట్ సాంకేతిక సమస్యలు ఉంటే ఈ-కేవైసి చేయించుకోవాలని సూచించారు. మండల కేంద్రం లో బొడ్డు సంతోష ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యాలని సూచించారు. వనమహోత్సవం టార్గెట్ ను వంద శాతం పూర్తి చెయ్యాలని ఎం పి డి ఓ ను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంన్నీ కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. సేల్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతుకి భూమి ప్రకారమే ఎరువులు అందజేయాలని తెలిపారు. రైతులకు ఎరువులు అధికంగా వాడకూడదని దాని వల్ల ఆరోగ్యం పాడవుతుందనీ తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణ మోహన్, ఎంపిడిఓ బాలయ్య, ఎంపిఓ శ్రీనివాస్. మండల వ్యవసాయ అధికారి నరేష్. ఆర్ఐ రాజమల్లు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.